అదృష్టం ఉండాలి

రాజశేఖరంగారికి జబ్బుగా వుందని టెలిగ్రాం వచ్చింది. అది చూసుకొన్న చలపతికి పిచ్చులూ వెర్రులూ యెత్తినాయి. వెంటనే కాకినాడ వెళ్ళటమా లేక వూరుకోవటమా అని సందిగ్ధావస్థలో పడ్డాడు. ఏమీ తోచక నాదగ్గరకు వచ్చాడు సలహా కోసమని. నాకు వాడు వెళ్ళటమే మంచిదనిపించింది. రాజశేఖరం గారికి ఆస్తి చాలా వున్నది. దగ్గర బంధువులు ఎవరూ లేరు. ఇప్పుడు వెంటనే వెళ్ళి ఆయనకు కాస్త ఉపచారాలు చేసి ఆయనచేత మంచి అనిపించుకుంటే అంతకంటే కావలసినదేముంది. ఆయనగారు మురిసిపోయి చలపతికి ఆస్తిలో పెద్ద వాటా యివ్వవచ్చును. వెంటనే వెళ్ళమని సలహా యిచ్చాను.

కానీ చలపతి వుత్సాహంగా లేడు. తాను యిప్పుడు తొందరపడి వెళ్ళినా ఆస్తి అంతా తనకు ఎల్లాగూ రాదు. తనలాంటి వారసులు ఆయనకు యింకా ఇద్దరున్నారు. అలాంటప్పుడు యిప్పుడు తాను హడావుడిగా వెళ్ళి డబ్బులు దండుగపెట్టుకోటం దేనికి? ఒక చెంప పదివేల రూపాయల ఆస్తి వస్తున్నా చలపతికి 'అదా' మీద నేదృష్టి. వస్తుతహా కాస్త జాగ్రత్తగల మనిషి! తాతగారు పోయినతరువాత వెళ్ళితే మంచిదని వాడి వూహ. కాని ఈ ఆలోచన లన్నిటికీ నేను 'బ్రేక్' వేశాను. ఇప్పుడు వెంటనే వెళ్ళకపోతే ఆస్తిలో చిల్లిగవ్వ కూడా రాదని చెప్పాను. చలపతికి ఇది నిజమేననిపించింది. అవును! అంతా అయిపోయిన తరువాత వెళ్ళితే లాభం లేదు! కనుక ముందే జాగ్రత్తపడాలి. కాని వొక సంశయం పీకుతున్నది. తనతోపాటు ఆస్తి పంచుకునే మిగతా వారసులు కాస్త నోరుగలవారు. వాళ్ళిద్దరూ కలిపి తనకు అన్యాయం చేస్తారేమో! అయినా అలా జరగాలని ఎక్కడున్నది.

నిజానికి చలపతి, రాజశేఖరంగారికి దగ్గర బంధువేమీ కాదు. చలపతి తాతకి ఆయన అన్నగారవుతాడు. వాళ్ళంతా నలుగురు అన్నదమ్ములు. రాజశేఖరంగారికి సంతానం లేదు. భార్య యిదివరకే మరణించింది. ఇకపోతే ఆయన అన్నదమ్ముల బిడ్డలు కూడా ఎవ్వరూ లేరు. వాళ్ల మనుమలు మాత్రం చలపతితో కలుపుకొని ముగ్గురున్నారు. వాళ్ళే ఆయన ఆస్తికి వారసులు.

కనుక చలపతికి ఆస్తిలో తప్పకుండా వాటా వస్తుంది. కాని వాడు వస్తుతహా అమాయికుడవటంవలన, మిగతా వారసులు వాడికి టోపీ పెట్టి ఆస్తిలో పెద్దభాగం కాజేస్తారేమోనని అనుమానం వేస్తున్నది. ఏమయినా ఈవిషయంలో చలపతి చాలా జాగ్రత్తగా వుండాలి. తాతగారి మెప్పుపొందటానికి చలపతి యిప్పటినుంచీ తాపత్రయపడాలి. లేకపోతే లాభం లేదు. కనుక చలపతికి తాతగారంటే విపరీతమైన అభిమానమున్నట్లు అందరూ అనుకోవాలి దానికి కావలసినంత నటన కావాలి. తెలివితేటలుగా మెలగటం చాలా అవసరం. అయితే దానికోసము ఏమిచేయాలన్నది

పి. విద్యాసాగర్

వాడికి పెద్దసమస్య అయికూర్చుంది.

"నాకేమిటో భయంగా వుందిరా! నువ్వు కూడా నాతో రాకూడదూ" అన్నాడు చలపతి.

"సంతోషించినట్లువుంది నీ తెలివి! నాకూ, మీవాళ్ళకూ ఏమిటి సంబంధం! నేనువస్తే ఎగ్జిబిషన్‌లో వింతవస్తువును చూసినట్లు నన్ను చూస్తారు. అయినా నీ కప్పుడప్పుడు భలే ఆలోచనలు వస్తూవుంటాయిరా"

"ఏమి చెయ్యమంటావురా! నాబుర్రకేమీ తోచటంలేదు."

"చెప్తా విను! ముందే రిహార్సల్సు వేసుకొని వెళ్ళాలి. అంటే నాటకాలలో మాదిరి "హా! తాతయ్యా! నీ కెటువంటి గతిపట్టినది" అన్నావంటే వీడు డ్రామా యాక్టరనుకుంటారు. పోతే అతివినయం ధూర్తలక్షణం కనుక అదీ లాభం లేదు. కనుక నువ్వు ఈ రెండింటికీ మధ్య మార్గంలో నడవాలి"

"ఏమిటిరా! నీదంతా వేళాకోళంగా వుంది"

"వేళాకోళం కాదురా! నిజంగానే! నువ్వు వెళ్ళగానే తాతయ్య యోగక్షేమాలు కనుక్కో! ఆయనకు ఉపచారాలు నువ్వే స్వయంగా చెయ్యి! ఆయన కాళ్ళు పిసకమంటే జాగ్రత్తగా పిసుకు. అంతే కాని, ఛాన్సు దొరికిందని గొంతు పిసికేవంటే చేతికి సంకెళ్ళు తగిలిస్తారు. ఇకపోతే ఎప్పుడయినా భాగవతంగాని, భారతంగాని తీసి ఆయనకు చదివి వినిపించు! ఆయనకు ఏది యిష్టమో నీకూ అదే యిష్టమని చెప్పు! తెలిసిందా!"

"అంతా బాగానేవుంది కాని, మిగతా వాళ్లు కూడా నాతో పోటీగా ఆయనకు సేవ చేస్తామంటే నేనేమి చెయ్యాలి."

"తూర్పు తిరిగి దండంపెట్టు! యింతేనా నీ తెలివి! వాళ్ళు దగ్గరకు రాకుండా నువ్వు జాగ్రత్తపడాలి! మీ తాతయ్య దృష్టిలో నువ్వు ముఖ్యుడుగా కనిపించాలి. అందువలన నువ్వు ప్రేమంతా వొలకపోస్తూ అమోఘంగా నటించాలి."

"ఏమయినా నువ్వుకూడా వస్తే నాకు ధైర్యంగా వుంటుందిరా."

"ఎందుకు నువ్వు పోరన్ మర్చిపోతే ప్రాంప్టింగు చెయ్యటానికా! అదేమీ లాభం లేదు. నీ స్వప్రయోజకత్వం చూపించరా యిందులో! మరీ అమాయకుడవయి పోతున్నావు."

"పోనీ మా తాతయ్య పోగానే వైరిస్తాను. అప్పుడన్నా నువ్వు తప్పకుండా రావాలి."

"ఎందుకు మీరంతా ఆస్తికోసం తన్నుకుంటుంటే రిఫరీగా వుండటానికా!"

నీదంతా మరీ వేళాకోళం అయిపోతున్నదిరా! నువ్వు వస్తే కాస్త ఆస్తివిషయంలో సలహా సంప్రతింపులకు పనికొస్తావని నా ఆశ! అంతకంటే మరేంలేదు."

"అంత అవసరమొస్తే అట్లాగే వస్తానులే! దానికోసం యిప్పటినుంచీ దిగులెందుకు!"

"అయితే ఆస్తివిషయంలో తాతయ్యనేమి అడగమంటావు?"

"ఏమీ అడగవద్దు! ఆయన ఏమి యిస్తే అది తీసుకో."

"బాగుంది! ఆయన వట్టిచెయ్యి చూపిస్తే నాగతేమి కావాలి!"

"అందుకని ముందుగానే సేవ కావాలి

వని పెద్దలిఖురాసి చూపిస్తే, వీడు ఆస్తి కోసం వచ్చే డనుకుంటారు, కనుక అది లాభం లేదు"

"పోనీ వొకపని చేస్తాను. 'తాతయ్యా! నాకు నీ ఆస్తిమీద ఆశలేదు. నీ ఆదరాభిమానాలుంటే నాకుచాలు' అని స్టాంపు కొడతాను."

"ఇది బాగానేవుంది కానీ, ఆయన చచ్చిపోతూ ఆస్తి అంతా మిగతా యిద్దరికీ రాసిచ్చి, నీకు మాత్రం ఆదరాభిమానాలు యిస్తానంటే నువ్వు తూర్పుతిరిగి దండం పెట్టాలి"

"అలా ఎన్నటికీ జరుగదు! ఆయనకు మాత్రం నామీదే ప్రేమలేదూ! నాకు కూడా తప్పకుండా ఆస్తిలో పెద్దవాటా యిస్తాడు."

"అలా అయితే నువ్వు అనుకున్నట్లుగానే, నాటకం ఆడు! సరే! నేను వస్తాను. నువ్వు అక్కడ జాగ్రత్తగా మెలగాలి" అని చెప్పి యింటికి వెళ్ళిపోయాను.

* * *

మర్నాడు చలపతి భార్యా పిల్లలతో కాకినాడ వెళ్లాడు. అక్కడకు వెళ్లంగానే చలపతికి గుమ్మంలో మిగతా యిద్దరు వాటాదార్లు కనపడ్డారు. కనకం పలుకరించకుండా ముభావంగా వూరుకున్నాడు. జగన్నాధం చలపతి వంక కొరకొర చూశాడు. ఆ చూపులో ఆస్తి అంతా తాము కాజేద్దామనుకుంటే వీడొకడు మధ్యన వచ్చి పడ్డాడు అనే భావం వ్యక్తమయింది. చలపతి యిది లెక్క చెయ్యకుండా గబగబా లోపలకు వెళ్లాడు.

"ఏమిటి తాతయ్యా! ఎన్నాళ్ళనుంచీ జబ్బు! ముందుగా వుత్తరమైనా వ్రాయలేదు" అన్నాడు చలపతి మంచం దగ్గరకు వెళ్ళి.

'నువ్వా! చలపతి! ఇదేనా రావటం! అంతా కులాసా" అన్నాడు ముసలాయన కళ్లు తెరుస్తూ.

"కులాసాయే గానీ, జబ్బు సంగతి యిన్నాళ్లు మాకూ రాయలే దేమిటి"

"మీకు రాయటం దేనికి? పెద్ద జబ్బేమీ కాదుగదా! అదే తగ్గిపోతుందనుకున్నాను."

"ఏమయినా నాకు ముందు తెలియచేస్తే బాగుండేది. ఒక నెలరోజులు శలవుపెట్టి మే

'అనాసిన్'
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక
1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫీన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'— గొప్ప బాధానివారిణి — వైజ్ఞానికంగా కూర్పబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి నరములముఖ్యస్థానములందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి రూఢిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తిని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉద్రేకముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణి ఎందుకనగా ప్రతివారును 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే.

నాలుగు మందుల
సూత్రమైన
'అనాసిన్'
వాడుడు.

V 102

మంతా వచ్చేవాళ్ళము. నీకుమాత్రం యిక్కడ సేవ చెయ్యటానికి ఎవరున్నారు చెప్పు! మేము వస్తే నేను, 'అది' కాస్త ఉపచారాలు చెయ్యటానికి వుండేవాళ్లము."

"అది నిజమేకాని, మిమ్మల్ని శ్రమపెట్టడం దేనికని వూరుకున్నాను."

"ఇందులో శ్రమ యేముంది తాతయ్యా! మాకు మాత్రం పెద్దదిక్కు ఎవరున్నారు చెప్పు! మా అమ్మ, నాయనా పోయిన దగ్గరనుంచి తల్లివయినా, తండ్రివయినా నీవేనని భావించాను" అన్నాడు చలపతి తన మాటలకు తానే సంతోషిస్తూ.

ముసలాయనకు అంతులేని ఆనందం కలిగింది. ఆయన చేతితో చలపతి తల నిమురుతూ,

"నాకు తెలుసురా! నీకు నేనంటే విపరీతమైన అభిమానమని"

"ఈ మాటల కేమిగాని ఇవాళ డాక్టరు వచ్చి వెళ్లాడా"

"ఆ! పొద్దునవచ్చి ఇంజక్షన్ యిచ్చి వెళ్ళాడు"

"డాక్టరుగారు ఏమన్నారు తాతయ్యా!" అన్నాడు చలపతి మాటల్లో ఆదుర్దా కనపరుస్తూ.

"పరిస్థితి క్షీణిస్తోంది అంటాడురా!... అయినా క్షయ వచ్చిన తరువాత బ్రతకటం కష్టమే" అంటూ ముసలాయన మూలిగాడు

"బ్రతికించావు! తొందరగా పోతే బావుండును" అని చలపతి మనస్సులో అనుకొని పైకి మాత్రం దిగులుపడుతున్నట్లు,

"అదేమి మాటలు తాతయ్యా! ధైర్యంగా వుండాలి వూరికే దిగులుపడితే ఎలా! నాకేమీ భయంలేదు జబ్బు త్వరలో తగ్గిపోతుంది. కాసేపు నిద్రపో తాతయ్యా! ఎక్కువగా మాటలాడితే హైరాణపడతావు" అన్నాడు చలపతి.

"పడుకుంటానుగాని, అమ్మాయి వచ్చింది కదూ! వంటింట్లో అన్ని సరుకులూ వున్నాయి. పెందరాడే వంట చేసుకొని భోజనం కానియ్యండి."

"అవన్నీ మేము చూసుకుంటాముగాని, ఈపూట నీకు జావగానీ..."

"అలాగే!అమ్మాయిచేతజావకాయించు"

చలపతి కుర్చీలోనుంచి లేచాడు. స్నానంచెయ్యటానికి దొడ్లోకి వెళ్లాడు. భార్య నీళ్ళు తోడిస్తూ కిఎలా వుందండీ! ఆయనకు" అంది.

"మన మనుకున్నట్లేవుంది! తొందరగానే వదిలిపోతుంది ఘటం" అన్నాడు చలపతి స్నానం చేస్తూ.

మధ్యాహ్నం భోజనా లయినాయి, జగన్నాథం, కనకం ఏమీ తోచకపోతే మ్యాట్నీ సినిమాకు వెళ్ళారు. ఇంట్లో ముసలాయన, చలపతి కుటుంబంతప్పితే ఎవ్వరూ లేరు.

"తాతయ్యా! భాగవతం కానీ, భారతం కానీ చదివి వినిపించమంటావా" అన్నాడు చలపతి మాటవరసకి.

"ఇప్పుడేమీ వద్దుగానీ, నువ్వు కావాలంటే వెళ్లి చదువుకో? పెట్టె తాళంచెవులు యిస్తాను. ఆ పెట్టెలో అన్ని పుస్తకాలూ వున్నాయి" అంటూ రాజశేఖరంగారు తాళం చెవులు యివ్వబోయాడు.

వద్దంటే బాగుండదని చెప్పి ఇష్టంలేకపోయినా చలపతి తాళంచెవులు పుచ్చుకున్నాడు. మనస్సులో ముసలాయిన మాటలు చికాకు కలిగించినా, పైకిమాత్రం వినయంగా.

"అది కాదు తాతయ్యా! ఈ రోజుల్లో వాళ్ళు సినిమాలూ, షోకులూ మరిగి పుణ్యం, పురుషార్థం సంగతి మరచిపోతున్నారు. (ఇది జగన్నాథం; కనకంల మీద దెబ్బ!) ఎప్పుడూ చెత్తకథలు చదవకపోతే, ఏదైనా పురాణం చదువుకుందామనే జ్ఞానం వాళ్ళకు వుండదు. ఏమో! నామటుకు నేను భారత భాగవతాలంటే చెవికోసుకుంటాను. అవి చదువుతుంటే అమితానందం కలుగుతుంది" అన్నాడు చలపతి తన పాత్ర జ్ఞాపకం తెచ్చుకుంటూ

"నిజంగా అదృష్టవంతుడివిరా! ఈ రోజుల్లో పురాణగ్రంథాలంటే అభిమానించే వాళ్ళు కొద్దిమందుంటారు. ఎవరి సంగతి ఎలావున్నా నాకు మటుకు ఆ పుస్తకాల పెట్టె పంచప్రాణాలు! అది లేకపోతే నాకు లోకమే లేదు."

"అదికూడా పూర్వజన్మ విశేషమే తాతయ్యా! మానవుడు పూర్వజన్మలో పుణ్యం చేసుకుంటేనేకాని, అలాంటి మంచి అలవాట్లు కలగవు. ఈ లోకంలో ఏది శాశ్వతం! చచ్చేవాడు మనవెంట వొక్కటీ రాగుకదా! అందువలనే హరిశ్చంద్రుడు 'మాయామేయ జగంబె' అన్నాడు (తనకు పద్యం పూర్తిగా రాదు) ఏమిటో మోహములో పడి ప్రతిదీ నిత్యమనుకుంటాము" అన్నాడు చలపతి ఉపన్యాస ధోరణిలో.

"నీకు ఎన్ని విషయాలు తెలుసునురా! ఏది హరిశ్చంద్రలో వొక పద్యంపాడు!" అన్నాడు ముసలాయన సంబరపడుతూ.

'చచ్చామురా బాబూ' అంటూ మనస్సులో విసుక్కొని పైకిమాత్రం "దానికేమి తాతయ్యా! తీరికగా వున్నప్పుడు అన్ని పద్యాలూ పాడుతాను. మరి నేను వస్తాను" అంటూ తాళంచెవులు తీసుకొని గబగబా గదిలోనుంచిబయటపడ్డాడు. 'హమ్మయ్యా!' అంటూ వొక నిట్టూర్పువిడిచి నెమ్మదిగా వెళ్ళి పెట్టె తెరిచాడు ఏముందో చూదామని

ఏముంటాయి! భాగవతం, భారతం, వాల్మీకి రామాయణం, యింకా యితర పురాణగ్రంథాలూ పెట్టెనిండా వున్నాయి. తనకు ఆ పుస్తకాలు చూస్తావుంటే గ్రీకు, లాటిన్ పుస్తకాలు లాగున్నాయి

ఒక పుస్తకం బయటకుతీసి చదవటం మొదలుపెట్టాడు. ఏమో! తాతయ్య మధ్యలో చూసిపోదామని గదిలోకి వస్తాడేమో! ఎందుకైనా మంచిది చదువుతున్నట్లు కనిపిస్తే. అలాగే వొక గంటసేపు కుస్తీపట్టి గదిలోనుంచి బయట పడ్డాడు. కాస్త గాలి పీల్చుకుందామని షికారుకు వెళ్ళాడు.

ఆ రాత్రి ముసలాయన మూలగటం మొదలుపెట్టాడు. విపరీతమైన బాధపడుతున్నాడు. డాక్టరువచ్చి చూసివెళ్ళాడు. ఇంట్లో అంతా ఆదుర్దా (పైకిమాత్రం) పడుతున్నారు.

తెల్లవారింది. రాజశేఖరంగారు బాగా క్షీణించిపోయారు. బ్రతికి బయటపడే సూచనలు కనపడటంలేదు ఆయన మనుమల్ని దగ్గరికి పిలిచాడు. ఆ సిలో ఎవరికేమి కావాలో చెప్పమన్నాడు. అంతవరకూ గుడిని మింగేద్దామా లేక గుళ్ళోని లింగాన్ని మింగేద్దామా అని అంచనాలు వేస్తూ వచ్చిన జగన్నాథం, కనకం వెంటనే తమకు కావలసినవన్నీ వొక పెద్దలిస్టు తయారుచేశారు. ముసలాయన అది చూసి తనలో నవ్వుకున్నాడు. చలపతిమటుకు అంతవరకూ బెల్లం కొట్టిన రాయిలాగా వూరుకున్నాడు.

"చలపతీ! నీ మాట ఏమంటావు" అన్నారు రాజశేఖరంగారు.

"నాకేమీవద్దు, తాతయ్యా! నీ ఆదరాభిమానాలుంటే అదే పదివేలు"

"అదేమి మాటరా! ఏదో వొకటి కోరుకో"

మేనేజరు:- ఇదుగో, నిన్ను సూటిగా ఒక ప్రశ్న అడుగుతాను, సూటిగా సమాధానం చెప్పు. నాఉద్యోగంలోనువ్వు, నీ ఉద్యోగంలో నేను ఉన్నామనుకో. ఆ పరిస్థితిలో ఏం చేస్తావు?

నౌకరు:- నౌకర్ని తీసి పారేస్తానండి.

★ అదృష్టం ఉండాలి ★

"నాకు జేబిమీదా ఆశలేదు తాతయ్యా! నువ్వు ఏదియిచ్చినా సంతోషంగా తీసుకుంటాను" అన్నాడు చలపతి తన మాటల నేర్పుకు లోపల సంతోషిస్తూ.

"అయితే సరే" అన్నారు రాజశేఖరం గారు ఏదో అర్థమైనట్లు. జగన్నాథం కనకం యిది చూసి విస్తుపోయారు. కొంప తీసి ముసలాయన తమకు వట్టి చెయ్యి చూపించడుకదా అని లోలోన భయపడ్డారు.

ఆరోజు మధ్యాహ్నం ప్లీడరుగారిని పిలిపించారు. రాజశేఖరంగారూ, ఆయనా వొక గదిలో కూర్చుని రహస్యంగా వీలునామా తయారుచేశారు. అంతా పూర్తిఅయిన తరువాత దానిని ప్లీడరుగారికిచ్చి భద్రం చేశారు.

ఆ రాత్రి ముసలాయనకు బాధ ఎక్కువయింది. విపరీతంగా మూలుగుతున్నాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. గదిలో వున్న దీపం గాలికి రెపరెప లాడుతున్నది. డాక్టరు వచ్చి పరీక్ష చేసి పెదవి విరిచాడు.

తెల్లవారేటప్పటికి రాజశేఖరంగారు కన్ను మూశారు. ఇంట్లో అంతా గొల్లుమని ఏడ్చారు. ఎక్కడలేని ఆపేక్ష అప్పుడు చూపించారు మనుమలు. చలపతిమరీ భోరున ఏడ్చాడు.

దహన క్రియలన్నీ సక్రమంగా జరిగిపోయాయి. కర్మకాండలు పూర్తి అయినాయి. ఇక ఎవరి యిళ్ళకు వాళ్ళు వెళ్ళే సన్నాహంలో వున్నారు. ఇంతకీ విలునామాలో ఏముందో ఎవరికీ తెలియదు. అంతా పరీక్ష ఫలితాలకోసం ఎదురుచూసే విద్యార్థులలాగా వున్నారు.

ప్లీడరుగారికోసం కబురు చేశారు. ఆయన వీలునామా తీసుకొచ్చి చదివాడు. అంతా విని జగన్నాథం, కనకం తెల్లమొహం వేశారు. తమ వాటాక్రింద ఎనిమిదివేల ఖరీదుచేసే పొలం మాత్రమేనా అని ఆశ్చర్యపోయారు. ఇన్నాళ్లు తాతగారికి ముప్పై వేలకు పైగా ఆస్తి వుందని తాము అంచనా వేశారే! ఏదో మోసం జరిగింది! ముసలాయన డబ్బు ఎక్కడో దాచిపెట్టి వుంటాడు. ఈవిధంగా వాళ్ళ ఆలోచనలు సాగాయి.

ఇకపోతే చలపతికి మూర్ఛ పర్యంతమైంది. అంతా విన్నాక తనకు తాతగారు పుస్తకాల పెట్టె యిచ్చి వెళ్ళాడు. పైగా వీలునామాలో తాను ప్రాణంతో సమానంగా చూసుకునే పురాణగ్రంథాలను చలపతికి ఇష్టమనే ఉద్దేశ్యంతో యిస్తున్నానని వ్రాశాడు! ఉదరించలేక పోయాడు! తనకెందుకు, వెధవ పుస్తకాల పెట్టె? ఆ గ్రంథాలు తనకేమీ వుపయోగపడేవి కావు. అమ్మకున్నా వంద రూపాయలు రావు.

చలపతి విచారంతో క్రుంగిపోయాడు. ఏమి చెయ్యటానికీ తోచటం లేదు. ఎంత పొరపాటయింది! అనవసరంగా తాతగారి ముందు తనకు గ్రంథాలంటే యిష్టమని చెప్పాడు. అయినా తాను వూరికే కూర్చోకుండా అనవసరం 'గ్యాసు' ఎందుకు కొట్టాలి? దానికి తాతగారు తగిన శిక్షే వేశాడు. అవును! తన తెలివితక్కువకు ఈ శాస్తి జరగాలిసిందే!

చలపతికి ఇక అక్కడ వుండటం యిష్టం లేకపోయింది. ఏమీ తోచటం లేదు. ఈ పుస్తకాల పెట్టె తన వెంట మోసుకెళ్లటం దేనికి? ఇక్కడే వదిలించుకుపోతే బాగుండును. రైలు ఖర్చులకన్నా డబ్బులు గిట్టుతాయి ఈ ఆలోచన రాగానే చటుక్కున

"జగన్నాథం! నాకా పుస్తకాలపెట్టె అక్కరలేదు. నీకు కావాలంటే తీసుకో! నాకో వందరూపాయలు ఇవ్వు చాలు! నాదోవన నేనుపోతాను" అన్నాడు చలపతి.

జగన్నాథం ఏమనుకున్నాడో ఏమో, జేబులో నుంచి వందరూపాయలు తీసియిచ్చి "ఇక మీదట ఆ పెట్టె నాదే" నన్నాడు.

మరీ మంచిది! వందరూపాయి లయినా వచ్చినాయి అదే చాలు అనుకొని తాళం చెవులు జగన్నాథానికిచ్చేశాడు. ఇక తాను అక్కడవుండి ప్రయోజనం లేదు. చచ్చినవాడి పెళ్లికి వచ్చిందే చాలునన్నట్లు చలపతి విరక్తి చేసుకొని వెంటనే భార్యా, పిల్లలతో రైలెక్కాడు.

వాళ్ళు అటు వెళ్లగానే జగన్నాథం మెల్లగా పుస్తకాల పెట్టె తెరిచాడు. పుస్తకాలన్నీ బయటకు తీసి వెదకటం మొదలుపెట్టాడు. ఆశ్చర్యం! ఒక పుస్తకంలో పదిహేను వేల రూపాయల కరెన్సీ నోట్లు వున్నాయి. జగన్నాథం, కనకం తమ అదృష్టానికి మురిసిపోయారు. చలపతి అమాయకత్వానికి మనస్సులో సంతోషించారు. దేనికైనా అదృష్టం ఉండాలంటూ జగన్నాథం పెట్టె మూసేశాడు. ★

FPY. 26-TEL

'నా గొంతుక బాగా పుండు పడినందున నేను మ్రింగలేక పోయాను'

కాని పెప్స్

ఉపశమనం కలిగించి పుండును మాన్పినవి

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన. వివారకసారములు కలవి, మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి రొమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంతశక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణిచివేస్తాయి, గొంతు పుండు బాధను ఉపశమింపచేస్తాయి కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్‌ఫ్లుయెంజా, బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

PEPS

పెప్సె గొంతు, రొమ్ము టేబ్లెట్లు మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

ఏజెంటులు: దాదా & కంపెనీ, పార్కు టౌన్, మద్రాసు.